www.PapaCambridge.com

UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts

October/November 2006

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose one from Section 1, one from Section 2 and one other.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are not permitted.
You may take unannotated set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.
At the end of the examination, fasten all your work securely together.
All questions in this paper carry equal marks.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన ప్రత్యుత్తర పత్రంలోని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.
నిర్దేశించిన స్థలాల్లో ప్రత్యుత్తరపత్రం/పత్రసంపుటి మీద మీపేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ప్రత్యుత్తర పత్ర సంపుటిలో కాగితం రెండువైపులా రాయండి. ముదురు నీలం లేదా నలుపురంగు సిరాకలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడవలదు.
పదకోశాలు అనుమతింపబడవు.
వాఖ్యావివరణరహితాలైన కేవల పాఠ్యగ్రంథాలను అభ్యర్థులు వెంట తెచ్చుకోవచ్చును.
**మొదటి విభాగం** నుండి ఒక ప్రశ్నను, **రెండోవిభాగం** నుండి మరొక ప్రశ్నను, రెండు విభాగాలలో నుండి ఏదైనా వేరొక ప్రశ్నను ఎన్నుకొని వేర్వేరు పాఠ్యాంశాలకు సంబంధించిన **మూడు** ప్రశ్నలకు జవాబులు రాయండి.

విడిగా అందించిన ప్రత్యుత్తర పత్రంలో మీ జవాబులను **తెలుగులో** రాయండి.
మీరు రాసే ప్రతి జవాబు 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.
ప్రశ్నలన్నిటికి గుణములు సమానము.
ఇచ్చిన కాలవ్యవధిని అభ్యర్థులు సమంగా విభజించుకొని జవాబులు రాయదగుదురు.
ఒకటి కన్నా ఎక్కువ ప్రత్యుత్తర పత్రాలను వాడినపుడు వాటినన్నిటిని చివరకు ఒకటిగా గుదికూర్చి కట్టండి.

This document consists of **5** printed pages and **3** blank pages.

UNIVERSITY of CAMBRIDGE

www.PapaCambridge.com

## విభాగం 1

కింది ప్రశ్నలలో (అ) **లేదా** (ఆ) అనే వాటిలో ఏదో **ఒక** ప్రశ్నకే జవాబు రాయండి.

1 **పోతన,** శ్రీకృష్ణుని దుడుకుజేతలు.

క. మ న్నేటికి భక్షించెదు,
మ న్నియమము లేల నీవు మన్నింపవు నీ
యన్నయు సఖులును జెప్పెద
రన్నా! మ న్నేల మఱి పదార్థము లేదే.

వ. అని పలికిన ముగుద తల్లికి నెఱదంట యైన కొడు కిట్లనియె.

శా. అమ్మా! మన్ను దినంగ నే శిశువనో యాఁకొంటినో వెఱ్ఱినో
నమ్మంజూడకు వీరి మాటలు మది న్నీవు కొట్టంగ వీ
రి మ్మార్గమ్ము ఘటించి చెప్పెదరు కాదేనిన్ మదీయాస్యగం
ధ మ్మాఘ్రాణము సేసి వా వచనముల్ దప్పైన దండింపవే.

వ. అని పలికి, నెయ్యంబున న య్యవ్వ నియ్యకొలిపి, క్రీడామనుజబాలకుం డైన యీశ్వరుండు తన
నోరు దెఱచి, ముఖంబుఁ జూపిన.

క. ఆ లలితాంగి కనుంగొనె
బాలుని ముఖమందు జలధి పర్వత వన భూ
గోళ శిఖి తరణి శశి ది
క్పాలాది కరండ మైన బ్రహ్మాండంబున్.

**(అ)** ప్రశ్న :

ఈ పాఠ్యంలో పోతనమహాకవి వర్ణించిన విషయ మేమిటి ?
'క్రీడామనుజబాలకుండైన యీశ్వరుండు' అని కవి అనడంలోని విశేషాలను వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

పై పాఠ్యాంశంలో అప్పటి యశోదమ్మ మనఃస్థితిని, ఆమెలో కలిగిన ప్రతిస్పందనను
భావించి రాయండి. [25]

www.PapaCambridge.com

2 **ధూర్జటి,** జీవుని వేదన - శ్రీకాళహస్తీశ్వర శతకము

శా. ఏ వేదంబుఁబఠించెలూత, భుజగం బే శాస్త్రముల్చూచెఁదా
నేవిద్యాభ్యసనం బొనర్చె గరి చెంచే మంత్రమూహించె, బో
ధావిర్భావ నిధానముల్ చదువులయ్యా! కావు! మీ పాద సం
సేవాసక్తియె కాక జంతుతతికిన్ శ్రీ కాళహస్తీశ్వరా!

**(అ)** ప్రశ్న :

ఈ పద్యంలో మీరు గుర్తించిన శ్రీకాళహస్తి క్షేత్ర మాహాత్మ్య కథావిశేషాలను వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

"బోధావిర్భావనిధానముల్ చదువులయ్యా! కావు"; "మీ పాదసంసేవాసక్తియెకాక జంతుతతికిన్" అనే ఈ వాక్యాంశాలలో ధూర్జటి మహాకవి భావించిన తాత్త్విక విషయాన్ని మీ మాటల్లో విశదీకరించండి. [25]

www.PapaCambridge.com

3 **రాయప్రోలు సుబ్బారావు,** ప్రబోధం

అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థాపించునాడు,
ఓరుగల్లున రాజవీర లాంఛనముగ
బలు శస్త్రశాలలు నిలుపునాడు,
విద్యానగర రాజవీథుల గవితకు
పెండ్లిపందిళ్లు గప్పించునాడు,
పోట్నూరికి సమీపమున నాంధ్ర సామ్రాజ్య
దిగ్జయ స్తంభమెత్తించునాడు,
ఆంధ్ర సంతతి కే మహితాభిమాన
దివ్యదీక్షాసుఖస్ఫూర్తి తీవరించె
నా మహావేశ మర్థించి యాంధ్రులార
చల్లు డాంధ్రలోకమున నక్షతలు నేడు.

**(అ)** ప్రశ్న :

తెలుగు సీసపద్యంగా వెలువడ్డ ఈ ప్రబోధ గీతంలో రాయప్రోలువారు ఆంధ్రసంతతి కందించిన "మహితాభిమాన దివ్యదీక్షాసుఖస్ఫూర్తి"ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

"ఆంధ్రత్వము, ఆంధ్రభాష అనేవి ఎంతో తపస్సు చేసి వుంటే తప్ప అలవడే విషయాలు కా"వని పెద్దలన్నారు - ఈ విషయాన్ని సహేతుకంగా నిరూపించండి. [25]

www.PapaCambridge.com

## విభాగం 2

4 **(అ) ప్రశ్న : శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి,** విమానం యెక్కబోతూనూ

సుబ్రహ్మణ్యశాస్త్రిగారు చిత్రించిన మల్లమ్మపాత్రలోని తిరుగుబాటు స్వభావాన్ని విశ్లేషించండి.

**లేదా**

'విమానం యెక్కబోతూనూ' అనే శీర్షికనుంచడంలో కథకుని ఉద్దేశ్యమేమిటో పరిశీలించండి.

**లేదా**

**(ఆ) ప్రశ్న: పాలగుమ్మి పద్మరాజు,** మానవులంతా సోదరులే(నా?)

వియ్యన్నగారి విల్లుగురించీ, అది తెచ్చిన తంటా గురించీ రాయండి.

**లేదా**

గోవిందం పాత్రను చిత్రించండి. [25]

5 **(అ) ప్రశ్న : కొడవటిగంటి కుటుంబరావు,** చదువు

సుందరం బాల్యాన్ని గురించీ, చదువును గురించీ మీరు గుర్తించిన విషయాలను విశదీకరించండి.

**లేదా**

**(ఆ) ప్రశ్న : కొడవటిగంటి కుటుంబరావు,** చదువు

చదువు నవలలో సీతమ్మ, సుబ్బమ్మ పాత్రల తారతమ్యాన్ని పరిశీలించండి. [25]

6 **(అ) ప్రశ్న : ఇందిరాపార్థసారథి - జి. రామకృష్ణారావు,** కథచెప్పిన నిజం

ఈ నాటిక రచనలోనూ, ప్రదర్శనలోనూ రచయిత చూపిన కొత్తదనమేమిటో వివరించండి.

**లేదా**

**(ఆ) ప్రశ్న :**

వాసంతి పాత్రను చిత్రించండి. [25]

BLANK PAGE

www.PapaCambridge.com

BLANK PAGE

www.PapaCambridge.com

**BLANK PAGE**

www.PapaCambridge.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.